

భారత్

ప్రసిద్ధి గాంచిన ప్రేమ కుర్చీలు
ప్రతి యింటిలో ఆఫీసులో
ఉండదగినవి
అమ్మకమునకు సిద్ధంగా యున్నవి
సచిత్ర ఉచిత క్యాటలాగు అడగండి
దయచేసి ఒకసారి విచ్చేయండి
శ్రీజయభారతమ్ & కో.,
(రిజిష్టర్డు)
182. రాయపేట హైరోడ్. మద్రాసు - 14

మా ఖాతాదారులకు, అభిమానులకు

ఉగాది శుభాకాంక్షలు

గ్రామ్. TYPEWRITER ఫోన్ నెం. 1065

ది లోటస్ టైప్‌రైటర్ & జనరల్ ఏజెన్సీస్,

ప్రకాశంరోడ్, గవర్నరుపేట, పో బా నెం 388, విజయవాడ-2.

Agents for:

Jakay Portable Typewriters & Bilograph Duplicators.



శుద్ధమైన, సౌమ్యమగు లక్స్
4 నానవెన్న రంగులలో
మీకు ప్రియమైన తెలుపులో కుడా వున్నది

వస్త్ర తన్నిం క్షణం తర్వాత మైంది మీ ప్రియమైన లక్స్ మనోహరమైన తెలుపులో పాలు, లేత గులాబీ, అరుపు, పీచు, నవపువన్న రంగుల సృష్టిని చిత్రించి. అన్నిటికీ పరిపోలే కాగితపు మూతలు — ప్రతిటికీ మీకు నెచ్చిన పరిమళంగల మీకు యిష్టమైన శుద్ధమైన, సౌమ్యమగు లక్స్

LUX

'నానవెన్న రంగులన్నీ మీ సొమ్మే!'

'రమణీయ రంగులలో నచ్చిన మెన్నిక నిరాటంకం'

శ్రీ ఎమ్.ఎస్.రామమ్ తెప్పరుపుకి

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

కథానిక

"సన్నజాజి"

'యశోధర'

దారం తెగిన గాలిపటం, ఆతని జీవన జ్యోతి. ఆత్మీయుడంటూ నోచుకోని వీధిగాయకుడు వీర్రాజు!

"తుమ్మల్లో ప్రొద్దుపొడవటం"- ఈ విషయం ఆలోచిస్తే, సూర్యకాంతి ప్రభావం తప్పక కనుబడుతుంది - తుమ్మలచాటున. ఒకటిమాత్రం అతిశయోక్తికాదు. ఆ నాలో చితంగా ఈమాట చప్పున స్ఫురిస్తుంది - అతడ్ని చూస్తే.

"తుమ్మలచాటున ప్రొద్దుగ్రుంకినట్లు గభాలున కనుపించదు. పర్యాలోకిస్తే సూర్యాస్తమయపు శాంతిధార ఎంతో కనువిందుగా అగుపిస్తుంది."

వీర్రాజు కర్మపరిపాకం సంరక్షింపబడలేదు. అందుకే ఆతడి ముఖంలో ఆనందపు ఛాయలు, గోరంచుకూడా- అగుపించవు. ఈ విషాదానికి తలయెత్తిన సమస్య లేమిటో?

"ఛ్ఛ."

"నిజం! నమ్మండి! ఈ బాధ, ప్రేమలోని ఈ వున్మాదం ఎవరికైనా తప్పవేమో మరి!"

అతడు ఉద్యోగి. మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎకౌంటెంట్. నూటముప్ఫయి తెచ్చుకొంటాడు. తోడివారితో స్నేహాన్ని కలుషితం చేసుకోవడం, అపలేని ప్రేమను బాధతో వ్యక్తపరుస్తూ, నిముషాల్ని లెక్కబెట్టుకోవడం -వాని ధ్యేయం!

ఒకనాడు వీర్రాజు నాస్నేహితుడు- ఈనాడూ! మా ఇద్దరి వుద్యోగాలు నూలుపోగులోని దారాల్లా, ఒకే నిడివి కలవి.

తన జీవితాన్ని భిక్షంగా గడుపుతున్నాడు వీర్రాజు, ఎవరి జాలికణం అతడిపై వర్షించదు. అలా జరిగితే, వీర్రాజు మరి చితికిపోవడం తథ్యం - మూసనీకంగా!

సాధారణంగా నిద్రమేల్కొనడం- అయ్యరు హోటలులో వేడి పొగల కాఫీని తృప్తిగా, పెదవులతో తడపుకోవటం, తీరుబడి అయితే పక్కపొడి నములుతూ, ఆఫీసుకు - వెనుక యెవరో తరుముకొస్తున్నట్లు ఫీల్ అవుతూ, త్వరితగతి చేరి, కుర్చీకి సాగిలబడటం అతడి ఉదయకాలపు పీరోచిత కార్యాలు!

గోడపై పొగమారిన హృదయం సూర్యకాంతికి ప్రతిఫలిస్తో కనుపిస్తోంది. అతగాడి హృదయం దావాగ్ని! ఈ మాటకు సవాలక్ష వ్యాఖ్యానాలు చేయటంలో, వీర్రాజు సెవరూ జయించలేరు.

మరిపంగా నవ్వుకొంటోన్న సూర్యోదయపు తెల్లటి కాంతిలో, సన్నజాజి-గంట టంగున ఏడు కొడుతోండగా, చిఱుగాలి రిక్షటకు చెదరిన పమిటను లాక్కుంటూ, వడిగా, ఆఫీసు గుమ్మం చేరుకోనే నిలబడి - "ఏమండోయ్"- అని పిలచింది.

వారికి ముఖప్రక్షాళనం ముగిసింది. ముఖంలో కోరికల రూపురేఖలు చిక్కగా అల్లుకున్నాయి. సుదూరపు కొలమునుండి వేయిపుష్పాల సౌరభం వీచింది.

"అమ్మయ్య! అతడు నావాడు!" 'శ్రీవారి' ముఖం చేయి ప్రక్కలు కాలేదు?-ఆమె హృదయంలో- తీయటి బాధ, వింతరంగుల్లో సొంపుగా గుబాళించి, పున్నాగపూలై చక్కిలిగింతలు పెట్టింది.

"అయ్యరు పంపిన టిఫిన్, కాఫీ- సన్నజాజికి, కాస్కుగాయిస్తో ఆశగా చూస్తోన్న వీర్రాజు వైపుకి, ఆ పడతి ముఖంలో నవ్వులు పువ్వులుగా రాలుతున్నాయి. తన భావాన్ని ఆమె కెలా విన్నవించుకోవాలో అర్థంకాక, చిక్కుచిక్కుగానే చూపుల్ని వంకరగా వేస్తో, కళ్ళమెఱుపుల్ని కాంక్షిస్తూ చప్పరిస్తున్నాడు, వీర్రాజు నగవులోని వెడిమల తీపిని, పుణికి పుచ్చుకొనిహాయిగా నిట్టూర్చింది-జాజి!"

"స్త్రీసౌందర్యాన్ని చూచి ఆనందించటం కొందరి సుతమయితే, గులాబి రెక్కల్ని హాయిగా స్పృశించి-వెనక్కు తిరగటం కొందరి అభీష్టం. రెండవ తరగతి కోవలోనే చేరవలె!- ఆ బ్రతిలేనేసిన చేలోనే 'మేయవలె' - అంటాడు వీర్రాజు.

వీర్రాజు జాజి ఎదలో- చోటు కోసం అగచాట్లు పడుతోంటే- చక్కని చేతలో—

"బాయ్- కిటికీరెక్క సవ్వడి చేసిన ఘడియకు కృతిగా- ఏకమైన రెండు శరీరాలు, ఆత్మలు, విడిపోయి, వ్యథలోని బాధను వ్యక్తపరచుకోవటం- 'ఆర్తత్రాణ పరాయణా' అన్న జాజి పిలుపు, 'జాజీ' అని విలపించే వీర్రాజు మూగబాధ-

ఒక నిట్టూర్పు పేపరులో మడిచి- బాయ్ విసరేసిన పేపరు గలగల—'

గారడీవాని సంపాదనలా, గాలిలో తేలిపోయాయి.

కొన్ని నిమిషాల నిశ్శబ్దత తరువాత- ప్రకృతి ధ్వనించింది. మరుక్షణంలో ఆమె మోముపై గాడ్పులు వీచినయ్. కుటుకు మూడ్చిన నాగువువలె, బుసలు కొడుతూ, మూల్గిన సర్పడికి, పొండి ప్రాణం పిగ్గుకేసి వీర్రాజు కెథవ శరీరం - కుంచించుకుపోయింది - సిగ్గుతో!

వీర్రాజు లేచినచోటే కూలబడి, రంగులు మారుతోన్న ఎదుటి వ్యక్తి ముఖాన్ని అవలోకిస్తూ, శోకిస్తున్నాడు. ఆతడి హృదయంలో, ఆనందంతాలూకు ఛాయలు దూరతీరాలకు సాగి, పాయలై సన్నగిల్లాయి.

ఇంతిలో రివ్వున విసరిన చల్లటి గాలి రిక్షటకు, ఆ మగువ మనసు పరవశం చెందినట్లయింది. ఆమె ఒడలిపై, అనంతమైన మహోల్లాసం, రూపురేఖల్ని దిద్దుకొని, భరించరానిదై చెంగునిలచింది. చప్పున 80 ఏండ్ల ముగవాడ్ని బంతిలా, బిగ్గ కవుకలించుకొని, చల్లని చూపులలో మధురభావాన్ని నిర్మించుకొంటో, సుందరమైనహాయిని, తీయగా పొంది, అరక్షణాల్ని-తృప్తిగా దొర్లించుకుపోయింది. వీర్రాజు ఆమె ప్రేమమూర్తి! సన్నజాజి ఆభీసుస్టెనో!

2

సన్నజాజి నిండైన విగ్రహం. నాజూకైనశరీరం,తాకితే కందిపోయేలా వుంటుంది. ఆ శారీరకసొబగు, సుందర విన్యాసంలో తేలిపోతో, కండ్లకు "కమ్మటి భావాన్ని" స్ఫురింపచేస్తుంది. పదంపాడితె ప్రతి మనిషి ఒళ్లుమరచి, ఆగిఆగి పలుకరిస్తోన్న మాధుర్యసంపదను స్పృశిస్తో, నిలబడాలి. పాదపు మడ్డైల, రవళి స్వనం కదలినప్పుడగుపించు భంగిమ, ఆ లావణ్యపు అనుభూతి, పారవశ్యత అసాధారణమైంది.వీర్రాజు కథనంలోని ప్రస్తావన ఇది.

ఈమె బ్రతుకు పుటలు తెరవటం- ఒక మహా నేరం! ఆ పతిత వాడిన గులాబి మోములో వీర్రాజు జీవన నౌక, వడిగా సాగిపోతోంది.

ఎండకు ఎండుతున్నాడు వీర్రాజు! సన్నజాజి పేరు చెబితే, ఒకనాడు ఇతడు విరచుకు పడటమే తరువాయి. అటువంటి మనిషి, ఆమెచే విసరబడ్డ గాలిరిక్షటకై తనువును చేరవేస్తో, అస్తవ్యస్తపు నింద్యపు బ్రతుకును మోయటం - నాకే చాలా బాధగా వుంది. తప్పదు! పాపం పండాలి- వాడు మారాలంటే?

కమ్మటి నిద్రకూడా ఏనాడూ పోయి యెఱుంగడు. ఆమెతోడిదే, జీవితం అనుకోవడమే- వీర్రాజు పెర్రి పెంర్రి ఆశయాలకు వస్తువు. ఆ వస్తు స్వరూపమే, గాలి ఒరవడికి వాలుగాలిలో మూరుమోగే సన్నజాజి తీలపాట!

"అడుగుజాడలు"-

ఈ మాటకు గొప్ప అర్థంవుంది. ఈ మాటకు వక్రభాష్యం పలికిన వేళల్లో, సన్నజాజికి అగ్రతాంబూలం ఈయటం - అత్యావశ్యకం!

చితికిపోయినవీర్రాజు ఆమెకోసమై, అహర్నిశలూ కృంగుతో, కాలవ్యవధిని నిందిస్తో, బక్కచిక్కిపున్నాడు. తనను నమ్ముకొన్న ఇల్లాలు, పిల్లా, పాప - కన్నీళ్ళ కడలిలో-కడతెడం దుఃఖాన్ని నింపుకొని, పెన్నిధిలేని ప్రేమను వ్యక్తపరుస్తో, వీర్రాజుకై ఎదురు చూడ్కులు చూస్తున్నారు.

ద్రవించని ఆతడి హృదయం ఖండరాయిలో లె, ఎండకు కసివాడిపోయి, కార్చిచ్చు బొగళ్ళ దాహంగా - స్వీకరిస్తోంది.

అరుణలేని జీవితం, నాకేమిటనుకొన్న వీర్రాజు-ఎండమావుల్లో తటస్థపడ్డ "పేరులేనిమనిషి"ని, విడువలేక "స్వకీయ"ను విడచి, క్రమిస్తున్నాడు.

3

ఒకనాడు—

కార్తికశుద్ధ చతుర్దశి. రాత్రి పది గంటలవేళదాకా మల్లెపొ పరచినట్లు తెరలు తెరలుగా వ్యాపించిన పండు వెన్నెలలోని మైకాన్ని హాయిగా స్పృశిస్తో, మైకంలోని ఆనందాన్ని 'సన్నజాజిరోసం' పరికిస్తో-మేలిమిని వదలి, మాలిన్యపు ధూళిలో సన్నజాజ ఇంటివైపే చూస్తుతూ- వస్తున్నాడు, వీర్రాజు.

అడుగులు తడబడం తున్నయి. ఎవరివో మాటలసడి- గాజుల గలగల- వెచ్చటి కవుకలి భ్రాంతి- తలలో తుయమబడ్డ మల్లెల సౌరభం- మింటిపై కళలం చిమ్మతోన్న చంద్రుని విక్రమలు- అపమానపు సంకేతం- స్ఫురిస్తోన్న పెదవులు - రానున్న మహోపద్రవానికి సాందిగా అతడ్ని, వెక్కిరిస్తున్నాయి.

అతను వస్తోన్న రాళ సడిచీమ చిటుక్కుమన్నంత ధ్వని సూచించినంతలో, బిగించబడ్డ విరహిణి తలపులు- దగ్గిరసా, జేయబడినయి. ఈ ధ్యాసలోనే లేడతడు!

తలుపులుతీసి బోర్లాబడిన వీర్రాజు, ఎదురుగా కనుబడిన దృశ్యంలో- 'మల్లెలు పఱచబడ్డ పాన్పుపై ఒకరిపై మరొకరు తూలి - ఆమె, మరెవరో?' క్రొత్తబావ ఎదలో తీయటిభావం అల్లుకొంటోంది. నిగారింపు ఒలకబోస్తున్న చిన్నదాన్ని మనసారా బాహువుల్లో బంధించాడు.

నవనాడులు బాధారోచితదృక్కుల సంధించాయి. ఏవో జ్ఞాపకాలు పాటలు పాటలుగా కదుల్తున్నాయి. కన్నీళ్ళలో వీర్రాజు సృష్టించుకొన్న ఆశాసౌధాలు శేకమేడల్లా గిరుక్కున తిరిగి మట్టిలో కలిసినట్లు-జరిగిన కథకు భరతవాక్యం పలికాయి.

ఎటకో వెళుతున్నాడు? పిలచినా అందుకోని దిశలకు తరలిపోతున్నాడు వీర్రాజు!

4

కాలవాహినిలో వత్సరాలు దొర్లాయి. మానవుల్లో, సంఘంలో, మనుష్యుల మనుతల్లో, అనేకమైన మార్పులు, ఈ మధ్యకాలంలో - తల యెత్తాయి!

"తనకన్నా తక్కిన కథం నయం!"

ఎంతటి హేయమైన పలుకు. సన్నజాజికి ఘటిల్లిన సంపద ఇది. సంస్కార వంతుల చిడ్డకు సంప్రాప్తించిన శేష జీవితం - ఇది!

ఎక్కడో ఓ చుక్క రాలింది. భయభ్రాంతిలో, మ్రాన్పడి నిలబడిన 'జాజి' ఒంటినిండా గుడ్డ కప్పుకొని, రోదించింది. ఆ రోదనకు మాటలు లేవు.

ఆ కళ్ళెంబడి అశ్రువులురాలాయి. తెలియరానిబాధ ముఖంలో దోబూచ మవుతోంది. పెదవులు ఒణుకుతున్నాయి. కంఠంలో జీర - పురి విప్పింది. భూమి బరువుగా శ్వాస విడుస్తోంది. ఆ ఊపిర్లులనుండి చలిగాలి తీవ్రత - వుండీ వుడిగి - వ్యాపిస్తోంది.

ఎందరో తన తోడిఆటలో గాఢ పరిష్వంగంలో విహరించారు. ఆ అనుభూతిరేఖలు రాలిపోతున్నాయి జ్ఞాపకపు పుటలనుండి.

తన సౌందర్యంతో భ్రమింపచేసిన వీరుడూ - విక్రమార్కుడూ, 'ప్రబుద్ధుడూ - రాకుమారుడూ', 'శేష్టుడు- కనిష్టుడు', 'మాధవుడూ-మారీచుడూ' జ్ఞప్తికి వచ్చినప్పుడు చెమ్మగిలిన కళ్ళు దైన్యంతో ఎర్రబడిన మోము, శేష విషాదానికి కృతికలుపుతున్నాయి.

5

ఓరవాకిలి వేయబడిన తలుపువైపు చూస్తో, దిగాలుబడిన "అరుణ" మోముపై, రాగరేఖలు నేటికి — ప్రసరించలేదు!

నేను వీర్రాజుకోసం .... ప్రతి చోటు, గాలిస్తున్నాను.

"అన్నయ్యా!" — అన్న, ఆ చెల్లి పిలుపు, నాకు, ఈనాటికీ ఒక మహా తపస్విని వాక్కులా, అణువణువునా వ్యాపిస్తుంది.

'ఆశల' పడవలో — అరుణ జీవిస్తోంది. ఆమె జీవితం - మంచిరోజు లెప్పుడో!

దంపతు లిద్దరూ ఏదో ఒక రోజున మా యింటికి వస్తామని ఆ రుణలేఖలో వ్యక్తమైన ఆశకు సాఫల్యం ఎప్పుడు?

తూర్పు జర్మనీలో టాగూర్ శత జయంత్యుత్సవాలకు సన్నాహాలు

భారతీయ సహకారి టాగూర్ శత జయంత్యుత్సవాలు జరపడానికి జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ చురుకుగా సన్నాహాలను జరుపుతున్నది. ఈ జయంత్యుత్సవాలు దేశమంతటా పెద్ద ఎత్తున జరుగుతాయనటానికి ఎలాంటి సందేహమూలేదు. పలుచోట్ల జయంత్యుత్సవసంఘాలు యేర్పడినట్లు వార్తలు వస్తున్నాయి.

తూర్పు జర్మనీ ప్రభుత్వ ఉన్నత, ప్రత్యేక విద్యాశాఖ ముగ్గురుభారతీయులకు విడుసంవత్సరాలపాటు టాగూరు స్కాలర్‌షిప్పులను యివ్వటానికి నిర్ణయించినదన్నది యీ వార్తలో ముఖ్యమైనది. ముగ్గురు భారతీయ విద్యార్థులూ జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ విశ్వవిద్యాలయాల్లో జర్మన్ భాషాతత్వశాస్త్రం, కళలు, చరిత్ర చదువుకోటానికి అవకాశం లభిస్తుంది. 1961 మే 7 వ తేదీన భారతప్రజలు ప్రపంచంలోని సకు స్త శాంతి ప్రియ ప్రజలతోపాటు జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ ప్రజలుకూడా జరుపుకొనున్న టాగూర్ శతజయంత్యుత్సవాల సందర్భంగా ఈ స్కాలర్‌షిప్పులు యివ్వబడుతున్నాయి.

'పెళ్ళికానుక' 'కాళిదాసు' చిత్రాలు

రాష్ట్రపతి బహుమతికై సిఫార్సు

1960 సంవత్సరానికి తెలుగు చిత్రాల్లో రాష్ట్రపతి బహుమతికొరకు పీనస్ పిక్చర్సువారి "పెళ్లికానుక", సారథివారి "కాళిదాసు" చిత్రాలు సిఫార్సు చేయబడ్డాయి.

"పెళ్లికానుక" చిత్రం తమిళంలో నిర్మించిన "కల్యాణ పరిసు" చిత్రానికి అనువాదం. పెళ్ళికానుక ఆంధ్ర దేశంలో రజతోత్సవాలు జరిపించుకున్న చిత్రం. అక్కినేని నాగేశ్వరరావు, రేలంగి, బి. సరోజాదేవి, కృష్ణకుమారి ఈ చిత్రంలో నటించారు. శ్రీధర్ దర్శకత్వంవహించారు.

"కాళిదాసు" చిత్రంలోకూడ నాయకపాత్రను శ్రీ నాగేశ్వరరావే నిర్వహించారు. ఈ చిత్రంకూడ శతదినోత్సవాలు జరిపించుకొన్నదే. చిత్రానికి దర్శకుడు కాళేశ్వరరావు.

"ధనం...బలం...మోహం..."

పూర్వకాలమున ఉత్తర హిందూదేశములోని బెనారస్‌నందు ఒకరాజుగారు ఉండేవారు.ఆయనకు గాజేంద్ర, నరేంద్ర, ఆనంద అనే ముగ్గురు కొడుకులు ఉండేవారు. ఆ రాజుగారు మరణించగానే ఆయన రాజ్యంలో ఉండే సైన్యాధిపతి యీ ముగ్గురు కొడుకుల్ని రాజ్యంనుంచి తరిమేసి, తానే రాజని ప్రకటనచేసి సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు.పాపం! ఆ ముగ్గురు అన్నదమ్ములు చేసేదేమీ లేక విచారంతో రాజ్యం వదిలేసి బయటికి వచ్చేశారు. వారు అలా నడిచి, నడిచి చివరకు ఒక్కచోటికొచ్చి ఆగిపోయారు. ఏం? ఎందుకంటారేమో!.... అక్కడవాళ్ళు నడుస్తూ వస్తున్న ఆ రోడ్డు మూడు మార్గాలుగ చీలిపోతోంది!....అంతేకాదు! అక్కడ ఓ చిన్న హోటలుకూడ ఉంది. అందుకని ఆ ముగ్గురు ఆ రాత్రికి అక్కడ ఆ హోటల్లో బసచేసి రాత్రి తెల్లవార్లూ నిద్రపోకుండ ఏదో మాట్లాడుతూ గడిపేశారు....ఏమిటి అంత ముఖ్యవిషయం? అని మీరడగవచ్చును!....ఏముంది?....మళ్ళీ వాళ్ళ రాజ్యాన్ని తిరిగి యెలా సంపాదించడమా అని ఆలోచన చేయసాగారు.

"ప్రపంచంలోకల్లా మిక్కిలి విలువైనదేదో చెప్పండిరా" అన్నాడు వాళ్ళపెద్దన్న రాజేంద్ర!

"నాకేం తెలీదు.." అన్నాడు ఆఖరివాడు ఆనంద్!.. ఈ సమయంలో ఆ హోటలు యజమాని కూతురు రాణి ప్రియ వాళ్ళకి టిఫిను తెచ్చింది. ఆనంద్ ఆమెకేసి ఒక్కసారి చూశాడు. ఆతని దృష్టిలో ఆమె చాల అందంగ కన్పించింది.

"అధికారం, బలం అన్నిటికన్న విలువైనవి అన్నయ్యా!" అన్నాడు. యింతలో నరేంద్ర.

"ఎందుచేత అన్నాడు?" రాజేంద్ర

"ఎందుచేత అని అడుగుతావే?.... మన సైన్యాధిపతికి అధికారం, బలం ఉండబట్టేగా మనల్ని తరిమేసి రాజ్యాన్ని అన్యాయంగ ఆక్రమించుకుని రాజై కూర్చున్నాడు." అన్నాడు రెండవ వాడు.

"కాదు!....అన్నిటికన్న అమూల్యమైనది డబ్బు!....మన రాజ్యాన్ని తన హస్తగతం చేసికొన్న ఆ దుర్మార్గుడు తన చేతిక్రింద సైన్యానికి డబ్బుయిచ్చి వాళ్ళని వశపర్చుకున్నాడు. అందుచేతే రాజవ కలిగాడు. కాబట్టి బలంకన్న ధనం గొప్పది. డబ్బుంటే బలం, అధికారం అన్నీ వస్తాయి. తెలిసిందా!" అంటూ తన అభిప్రాయాన్ని చెప్పాడు రాజేంద్ర.

ఈ విషయంపై ఆ అన్నదమ్ములిద్దరు చాలాసేపు వాగ్వివాదం జరిపారు. ఘర్షణపడ్డారు.... కాని ఆనంద్ ఆ విషయంలో తల దూర్చలేదు. అసలు ఆనంద్ దృష్టిలో తన అన్నలిద్దరూ తప్పు అభిప్రాయమే పడుతున్నారని ఉంది. సరే!... తెల్లారిన తర్వాత వారంతా టిఫిను తీసుకొని హోటలువానికి చెల్లించాల్సిన డబ్బు చెల్లించేసి బయలుదేరారు.

"తమ్ముళ్లూ!....నేను ఇలా ఉత్తరం వైపుకిపోయి దోవకెంబడి వెళ్ళి విశేష ధనంతో తిరిగి వస్తాను! తెల్సిందా? అన్నాడు పెద్దన్న రాజేంద్ర.

"అయితే నేను యిలా పడమటి వైపుకిపోయి దోవ వెంబడి వెళ్ళి అపారమైన సైన్యంతో తిరిగివస్తాను యిలా దక్షిణవైపుకి పోయే మార్గాన్ని ఆనంద్‌ని వెళ్లనిద్దాం! వాడి యిష్టం వచ్చినదాన్ని వాడ్ని తీసికొనిరానిద్దాం...." అన్నాడు నరేంద్ర.

"అయితే మళ్ళీ మనం కలుసుకోవటం యెప్పుడు? యెక్కడ?...." అన్నాడు ఆనంద్ అఖరికి.

"ఇక్కడే!.... యివాళ్ళకి సరిగ్గా పదేళ్ళ తర్వాత యిదే రోజున యీ హోటల్‌లోనే కలుసుకుందాం!.... అప్పుడు చూద్దాం!.. ప్రపంచంలో కల్లా ముఖ్యమైనది ఏదో!.... దాని సహాయంతో మనం మళ్ళీ మనరాజ్యాన్ని సంపాదించుకో వచ్చును." అన్నాడు నరేంద్ర.

అంతా యీ నిర్ణయానికి ఒప్పుకొన్నారు. ఒకళ్ళ దగ్గర ఒకళ్ళు శెలవు చ్చుకుని బయలుదేరారు. రాజేంద్ర ఉత్తరంవైపు, ఉరుకులు, పరుగులు పెడ్తూ బయల్దేరాడు. నరేంద్ర పడమరవైపు పరుగు తీశాడు.... పాపం!.... ఆనంద్‌కే అడుగు పడటంలేదు, ఆ హోటలు గుమ్మందగ్గరే నిల్చుని అన్నలిద్దరూవెళ్ళిపోతుంటే వాళ్ళకేసి బాధగ చూడసాగాడు.... వాళ్ళిద్దరూ కనుచూపుమేర దాటిపోయాయ.... రాణిప్రియ దగ్గర శెలవ తీసికొని బయల్దేరాలని ఉంది ఆనంద్‌కు.... కాని ఆమె బయటికి రావటంలేదు.... అందుకని బాధతో, యిక తప్పదని దక్షిణం వైపు నడిచాడు.

నరేంద్ర నిర్ణయించిన పదేండ్లు క్రమక్రమంగా గడిచిపోయాయి. వారు తిరిగివచ్చి కలుసుకోవాల్సిన రోజు వచ్చింది. ఆ మూడురోడ్ల దగ్గరఉన్న ఆ హోటలు యిప్పుడు పెద్దదైంది. చూడ్డానికి చాలబాగుంది. ఆహోటలు ముందు రకరకాల పూలమొక్కలతో చాల అందంగ సువాసనలు వెదజల్లుతూ ఉంది. ఆ హోటలు యజమాని కూతురురాణి ప్రియ హోటలు గుమ్మం దగ్గర నిల్చుని ఉన్నది. రాణి ప్రియ పెద్దదైపోయింది. ఆమె చేతిలో చంటిపాప ఉంది. ఆమె కిరువైపుక్కల యిద్దరు పిల్లలు నిలబడి ఉన్నారు. వాళ్ళు అక్కడ నిలబడి ఉత్తరంవైపు రోడ్డుకేసి ఓసారి, పడమర రోడ్డుకేసి ఓసారి చూస్తున్నారు.

ఇంతలోనే ఉత్తరం వైపునుంచి, పడమర వైపునుంచి బ్రహ్మాండమైన సైన్యాలు వస్తున్నాయి. ఉత్తరంవైపు సైన్యంలో ఒంటెలు,గుర్రాలు బారులు బారులుగ వస్తున్నాయి. వాటిమందు బంగారపు వస్త్రంచే కప్పబడిన ఓపెద్ద ఏనుగ వస్తోంది.

దాని ఒంటిపై ఉంచబడిన ఆ వస్త్రంపై మణులు, రత్నాలు ధగధగ మెరిసిపోతున్నాయి. దానిపై ఒక చక్కని ఆసనము అమర్చబడింది. ఆ ఆసనముపై అలసి సొలసి పోయినప్పటికి పౌరుషంగాను,శౌర్యంగాను చూస్తున్న ఓ వ్యక్తి కూర్చున్నాడు. అతనే పెద్దవాడు రాజేంద్ర.

ఇకపోతే పడమరవైపు బారులు బారులుగ గుర్రాలమీద సైనికులు మూంచి కండపుష్టి గలవారువస్తున్నారు. ఒక్కొక్కడి చేతిలో కత్తులు, విల్లులు, ఉన్నాయి. వాళ్ళంతా ఏదో వింత భాషలో మాట్లాడు కుంటున్నారు. వారిముందు వారి నాయకుడుగ పొడుగైన దృఢకాయుడు గుఱ్ఱంపై స్వారీ చేస్తూ వస్తున్నాడు. అతడు ఇనుప కవచాన్నిధరించి, కత్తిచేతబూని, మహా భయంకరంగ కన్పిస్తున్నాడు. అతను ఎవరను కుంటున్నారు? ఎవరోకాదు! మన నరేంద్రుడే!....

ఈ రెండు సైన్యాలు హోటలు దగ్గరకు ఒకేసారి వచ్చాయి. నరేంద్రుడు గుఱ్ఱంమీదనుంచి దిగి గబగబ అన్నగారి దగ్గరకు వెళ్ళాడు. ఈలోగా రాజేంద్రకూడ ఏనుగు దిగి తమ్ముడ్ని కలుసుకుని యిద్దరూ ప్రేమ పూర్వకంగా కౌగలించుకున్నారు.

"అరె!... అన్నయ్యా! అప్పుడే ముసలి వాడివైపోయినట్లున్నావే!" అన్నాడు నరేంద్ర!

"అవును! తమ్ముడూ!.... ఆహారాత్రాలు తిండి తిప్పలు లేకుండ పది సంవత్సరాలు అష్టకష్టాలు అనుభవించాను .... అయినా దానికి నేనేం విచారపడటంలేదు .... అపారమైన ధనాన్ని సమకూర్చుకలిగాను.... అంతే చాలు! .... ఇప్పుడు నేను యావత్ప్రపంచంలోకెల్లా మిక్కిలి ధనవంతుడ్ని.... అదిగో!.... నా బలగం చూశావా! ఆ ఒంటెలు, ఆ గుఱ్ఱాలు, ఆ మనుష్యులు.... వాళ్ళంతా వేటితో నిండిఉన్నారని నీ ఉద్దేశం? .... డబ్బు!.... రత్నాలు, మణులు, మాణిక్యాలు! .... చూశావా! తమ్ముడూ!....ఎంత డబ్బు సంపాదించానో!....ఇప్పుడు నేను యీధనంతో మన రాజ్యాన్ని కొనేయగలను!.... తమ్ముడూ!.... తెల్సిందా యిప్పటికేనా!.... ప్రపంచంలోకెల్లా విలువైనది ధనం...." అంటూ రాజేంద్ర తనపదేళ్ల కష్టం వివరించి చెప్పాడు.

"అన్నయ్యా!.... నీ మాటలు బట్టి నువ్వు చాలా ధనం గడించావని అర్థమయింది .... కాని అంతమాత్రం చేత డబ్బే విలువయిందని అనుకొనటం అవివేకం!.... అటు చూడు! నా సైన్యాన్ని!.... నేనూ యీ పదిసంవత్సరములు పడరాని పాట్లు పడి యింత పెద్ద సైన్యాన్ని ప్రోగుచేశాను.... ఇప్పుడు నేను తలచుకొన్నానంటే వాళ్ళ సహాయంతో మన రాజ్యాన్ని తిరిగి సంపాదించేయగలను. తెల్సిందా!.... అన్నయ్యా!.... ఏనాటికైనా ప్రపంచంలోకెల్లా ముఖ్యమైనది బలం.... అంటూ తన వాదాన్ని చెప్పాడు నరేంద్ర.

"అయితే సరే! ఆ విషయం ఒప్పుకుంటాను!....మరి యింతమంది సైన్యం ఉన్నారు కదా! నీకు!.... వీళ్ళందరికి తిళ్ళు తిప్పలు, గుడ్డ గుడుసు, యివ్వాలంటే కావాల్సిన డబ్బేది నీదగ్గర? అయినా నీవు వాళ్ళకిచ్చే డబ్బుకన్నా యెక్కువ డబ్బుని నిస్తానంటే అంతా నావైపు తిరిగిపోతారు. తెల్సిందా!.... అందుచేత డబ్బే యీనాడు అన్ని సమస్యలకుముఖ్యం.. 'ధనమూలమిదంజగత్' అనే వాక్యం వినలేదూ!...."అన్నాడు రాజేంద్ర.

"అలాగా!.... అన్నయ్యా!.... నీ అవివేకానికి నాకు నవ్వొస్తోంది!— చూడు! ఒక్కసారి నేను యీల వేశానంటే నా వేలాదిసైన్యం నీ మనుష్యులమీదపడి చంపిపారేస్తారు. దాంతో ఆ డబ్బంతా నాకే దక్కుతుంది!.... తెల్సిందా!.... అందుకని యిప్పటికైనా తెలివిలో!.... ఎప్పటికైనా యీ లోకంలో జయించేది బలమేనని...." అన్నాడు నరేంద్రుడు.

ఈ మాటలు విన్నవెంటనే రాజేంద్రకు కొంచెం భయం కల్గింది.."తమ్ముడు అవసరమైతే అన్నంతపనిచేసేయగలడు. అందుకనిఅలాంటిప్రమాదం జరక్కుండా ఉండడంకోసం యీ రాత్రికి రాత్రే వాడి సైనికులందరికి ఎక్కువ సొమ్ము ముట్టచెప్పి నావైపుకితిప్పేసుకుంటాను. అని మనస్సులో అనుకున్నాడు." అని అనుకున్నాడు రాజేంద్ర. సరిగ్గా ఆదేసమయానికి నరేంద్రకూడ తన మనస్సులో ఇలా అనుకున్నాడు. "అన్నయ్య అన్నంతపని చేస్తాడు. అందుకని యీ రాత్రికి రాత్రే నా సైనికుల్ని పురమాయించి అన్నయ్యమనుష్యులందర్ని చంపేసి ఆ డబ్బు లాగేసుకొంటాను."

అయితే యీ అన్నదమ్ము లిద్దరు ఎవరి విషయం వాళ్ళు పైకిమాత్రం చెప్పుకోలేదు. ఇంతరగడ జరిగాక వాళ్ళకి గుర్తుకొచ్చింది తమ్ముడుఆనంద్

(మిగతా 10 వ పేజీలో)

చిరునవ్వులతో అలరారే చిన్నారిలోకం

సంవత్సరాదినాడు గృహాలంకరణకై చైనా చిత్రకారుడు చిత్రించిన చిత్రం.
చిత్రకారుడు మాయ్‌లాంగ్.

అయిదు రాళ్లు

(7 వ పేజీ తరువాయి)

మేము వెళతామని". అప్పుడు ఆ గ్రద్ద ఎప్పుడూ ఎగరనంత బాగా ఎత్తుకు ఎగిరి ఆకాశంలో అయిదు తెల్లని రాళ్ళను వదిలి క్రిందికి తిరిగివచ్చి, వాళ్ళతో పగలంతా విశ్రాంతి తీసుకుని రాత్రిపూట ప్రయాణం చేయవంది. వాళ్ళు సరేనని ఆ పగలంతా విశ్రాంతి తీసుకున్నారు. రాత్రవగానే ఆకాశంకేసి చూస్తే వాళ్ళకు అయిదు కొత్తనక్షత్రాలు మిలమిలా మెరుస్తూ కనబడ్డాయి. అప్పుడు వాళ్ళు ఆ నక్షత్రాలదిక్కుగా ప్రయాణమై త్వరలోనే సముద్రం దగ్గరకు చేరుకున్నారు.

ఇప్పటికీ ప్రతి